
# శవ జాగరణం

–దూపాటి సంపత్కుమారాచార్య



"చూశావా, ఇవాళ!"

"ఇవాళ అంతే!"

"రెండువైపులా తాళాలు, ఇంట్లో దీపాలు."

"చూడు, రాములూ! నేను ఆ ఇంటి బాత్‌రూమ్ ద్వారా వెళ్తాను. నువ్వు కింద ఉండు."

"ఓ.కె. మనవాడు ఆటోలో వీధి చివర ఉంటాడు అంతేగా!"

"ఉరేయ్! ఈ ఒక్కసారే! తర్వాత మన పార్ట్నర్ షిప్పు లుండవు. అంతే!"

అన్న ప్రకారం రంగయ్య తంటాలు పడి ఆ ఇంటి బాత్‌రూమ్‌లోకి దిగాడు.

రాములు బయట నిల్చున్నాడు సెంట్రీలాగా.

రంగయ్యే పట్టుబడకుండా దొంగతనాలు చేయడంలో అందె వేసిన చెయ్యి. గోడ దూకి బాత్‌రూంలో అడుగుపెట్టిన రంగయ్యకు గుండె ధైర్యం చాలలా! ఎన్నాళ్లకి మళ్లీ తానీ వృత్తిలోకి వచ్చాడు. ఎన్నిసార్లు కొడుకుల్ని బ్రతిమిలాడినా వాళ్లు వెళ్లవద్దన్నారు. "నీకెందుకు నానా, దొంగతనం! ఇన్నాళ్లూ దొరతనం చేశావే, దొంగతనమే చేశావే మమ్మల్ని పెద్దవాళ్లను చేశావు. నేను రెండు రిక్షాలు కొన్నాను. కష్టపడి అన్నయ్య ఆటో కొన్నాడు. మేం తెచ్చింది చాలదూ! నీ కోడళ్లు, మనవళ్లు ఆప్యాయంగా చూస్తున్నారు. సారా మానేశావ్! అమ్మ పోయింది గాబట్టి నువ్వు ఒంటరివాడివి అనుకోకుండా అన్నీ చూస్తున్నాంగా! మళ్లీ దొంగతనం ఎందుకూ! అన్నారు కొడుకులు.

ధర్మరాజంతటి వాడు జూదంలో అన్నీ పోగొట్టుకున్నా విరాటరాజు కొలువులోకి మారువేషంలో వెళ్లినప్పుడు 'నువ్వేం చేస్తావ్' అంటే పాచికలాట వినోదంగా ఆడతాను అన్నాడు- అదీ సంగతి.

"ఔనులే! పేకాటలో అంతా పోయినా, అదే పేకముక్కలు జేబులో పెట్టుకుని తిరిగినట్టు, ఈ ఒక్కసారే- అంతే! పట్టుబడితే మేం రాము. జామీనూ, బెయిలూ ఉండదు - నీ ఇష్టం!"

"అబ్బే, పట్టుబడటం ఈ రంగయ్య డైరీలోనే లేదు."

ఇదంతా కళ్లముందు కన్పిస్తుంటే రంగయ్య భయంభయంగా గోడ దూకి బాత్‌రూంలోకి వచ్చాడు. తలుపు మూసి ఉంటే వెనక్కి తిరగాల్సిందే. కాని అదృష్టవశాత్తు తలుపు తీసి ఉంది. బాత్‌రూం నుంచి బయట వరండాలోకి వచ్చాడు. నాలుగు గదులు బయట తాళాలు వేసి ఉన్నాయి. ఎంతో ఆశపడి వచ్చాడు- ఈ ఇంట్లో చాలా డబ్బు ఉంటుందని. ఎందుకంటే- ఆ ఇంటివాళ్లకు రెండు కార్లు, రెండు స్కూటర్లు. ఆ ఇంటి ఆడవాళ్లంతా ఖరీదు చీరకలు కడతారు.

కానీ ఆ ఇంట్లో అన్నీ తాళాలు వేసి ఉండడంతో కొంచెం ఖంగుతిన్నా తాళాలు తీయడంలో తన నేర్పు చూపించే ఘడియ వచ్చినందుకు చాలా సంతోషించాడు రంగయ్య. "అంటే ఈ ఇంట్లో ఎవరూ నాలుగు రోజుల్నుంచి లేరన్నమాట. అంతా నిశ్శబ్దం. మెయిన్ బయటుండడంతో ఫ్యూజు తీసేశాడు. చిమ్మచీకటి, నిశ్శబ్దం... సిటీకి చాలా దూరంలో ఉన్న చిట్టచివరి ఇల్లు అది. మనుష్య సంచారమే లేదు. చీకటి...

చాలా ప్రయత్నం చేసినా ఒక్క తాళం ఊడిరాలేదు. పట్టుదల వచ్చింది. సినిమా మ్యాట్నీ టిక్కెట్టు క్యూలో నిలబడి తనదాకా వచ్చేటప్పటికి బుకింగ్ క్లోజ్ అయితే తర్వాత ఆటకి పట్టుదల వచ్చి క్యూలో మొదటివాడు అవ్వాలని అప్పట్నుంచే నిలబడి ఉండడం- పట్టుదలలో గుర్తు.

నిరాశతో వెనక్కి తిరుగుదాం అనుకున్నాడు రంగయ్య. వెనక్కి వట్టి చేతుల్తోనా! ఇంక ఒక్కటే దారి. ఆ తాళం బ్రద్దలు కొట్టాలి. చప్పుడైనా ఇంట్లో ఎవరూ లేరు కాబట్టి వినబడదు. చెమటలు పోస్తున్నాయి. ఎవరన్నా వచ్చి హఠాత్తుగా తనమీద పడినంత టెన్షన్. రాత్రి 12 దాటింది. ఎక్కడో ఓ మూలనుంచి మూలుగులు వినిపిస్తున్నాయి. ఆ మూలుగు- ఆడ మనిషిదే అని రంగయ్య సిక్త్ సెన్స్ చెప్పేసింది. రానురాను ఆ మూలుగు ఎక్కువైన కొద్దీ రంగయ్యలో మానవత్వం తొంగిచూడడం ప్రారంభించింది. అలా ఏ బాధతో ఎవరు మూలుగుతున్నారో చూడందే ఏ పనీ చేయలేనంత టెన్షన్.



## తెలుసామరి!

ఫ్రెండ్: ఏంట్రా సుబ్బారావ్... అలా దిగులుగా కూర్చున్నా వేం?

సు.రా: "నాకు అప్పుడే 32 ఏళ్ళు వచ్చాయ్!"

ఫ్రెండ్: "ఐతే??"

సు.రా: "ఈపాటికి అలెగ్జాండర్ ప్రపంచాన్ని జయించాడు... నేను కనీసం వార్డు కౌన్సిలర్‌నైనా కాలేదు!"

ఫ్రెండ్: "నీకో విషయం తెల్సా?- అలెగ్జాండర్ తన 33వ ఏట చనిపోయాడు!"

బాత్‌రూం పక్కనే ఉన్న చిన్న గదిలో ఓ మంచంమీద ఓ ముసలిది మూలుగుతోంది. తలుపులు దగ్గరగా వేసి ఉన్నాయి. ఆ సందులోంచి చూశాడు. తాను లోపలికి పోగానే ఆ ముసిల్ది దొంగ అని అరిస్తే చుట్టుపక్కల జనం... మళ్లా జైలు కటకటాలు లెక్కపెడుతూ కూర్చోవాల్సిందే!

అయినా రంగయ్య జాలితో క్రుంగిపోయాడు. మనిషి మనసులో కఠిన కర్కశ శిలలా ఉన్నా ఎక్కణ్నుంచైనా కరుణరసం ఉబుకుతుంది. మనిషి మనస్సే అంత! అందులో రంగయ్య చాలా బాధలు అనుభవించాడేమో అతనిలో కరుణ గూడు కట్టుకుంది. "దాహం... మం...చి...నీ...ళ్లు" అంటున్న ఆ ముసలిగొంతు ఎప్పుడో నూతిలో పడిన స్వరంలా ఉంది. నిజమే, ఆ వయస్సులో ఆమెకేం బాధలున్నాయో! రంగయ్య తలుపులు తెరచుకుని లోపలికి వచ్చాడు. నిశ్చేష్టుడయ్యాడు. మంచానికి అతుక్కుపోయి అస్థిపంజరంలా ఉన్న ఓ స్త్రీ మూలుగుతోంది. ఆమె బలవంతంగా కళ్లు విప్పింది. దగ్గరే ఉన్న జగ్గులోని నీరు ఆమె గొంతులో పోశాడు- కొంచెం తెప్పరిల్లింది.

"ఎవరు నాయనా, నువ్వు!" ఒక్కో అక్షరాన్ని అతికష్టం మీద ఉచ్చరిస్తున్న ఆమెను చూడగానే అతని మనసు ద్రవించింది. తన తల్లి జ్ఞాపకానికి వచ్చింది. నువ్వు... దొంగవా, బాబూ! ఇదిగో తాళాలు. అన్ని గదులు చూసుకుని ఏం కావాలో పట్టుకుని పో! నే నెలాగూ లేవలేను. అరవలేను. అరిచినా వినిపించదు.

రంగయ్యకు ఆశ్చర్యం వేసింది. దొంగని ఆహ్వానించడమా...

"అమ్మా! మీ...రు!"

"ఏమన్నావు అమ్మా అనా! ఎన్నాళ్లకు ఆప్యాయత రంగరించే మాట విన్నాను. రా బాబూ, కూర్చో! నువ్వు దొంగవేనా, బాబూ! ఎందుకు వస్తావు కాకపోతే!"

"ఔనమ్మా! నేను దొంగతనానికే వచ్చాను!"

"ఇంకా ఆలస్యం ఎందుకు? తీసుకో తాళాలు. ఆ గదుల్లో నగలు, టి.వి., వి.సి.ఆర్., డబ్బు ఉంటుంది తీసుకువెళ్లు. మళ్లా నా కొడుకులు ఎప్పటికి వస్తారో! అసలు నేను పోయేలోగా వస్తారో లేదో!

మీరెవరమ్మా.. ఇలా పడిఉన్నారు. ఇంట్లో యింకెవరూ లేరా!"

ఉన్నారు నాయనా! కొంచెం ఓపికపడితే చెప్తాను. నేను ఒక ముసలి ఆవును... పాలిచ్చినన్నాళ్ళు - గడ్డి -తవుడూ - ఖరీదైనా ఆహారం పెట్టారు. ఈచుకుపోయాక ఇలా మారుమూల గదిలో పడేశారు. వాళ్ల ఆనందాలే వాళ్లవి. నేను ఎంత త్వరగా పోతానా అని ఎదురు చూస్తున్నారు వాళ్ళు" ఆయాసంతో రొప్పుతూ వున్న - ఆ అవ్వకళ్లలోంచి కారుతున్న కన్నీటిని చేతితో తుడిచివేశాడు — రంగయ్య —.

నా .. సొద అంతా చెబుతున్నానా! నాయనా! నిన్ను చూస్తే .. మనసున్న మనిషిలా కన్పించావ్ - అందుకే చెబుతున్నాను.నేను ఒక అరిటాకును - అందనంత ఎత్తుమీద ఉంటే. నిచ్చెనతో ఎక్కికోసి నా సుకుమార శరీరాన్ని చక్కగా తుడిచారు. తియ్యని పదార్థాలు ఎన్నో నా మీద పెట్టుకొని తిన్నారు. సంతోషించారు. తర్వాత నిర్దాక్షిణ్యంగా నన్ను విసిరి పారేశారు. పారేసే ముందు అంటుకొన్న మధుర పదార్థాలున్నాయేమోనని శుభ్రంగా నాలుకతో నాకి మరీపారేశారు."

ఆ అమ్మ దుఃఖమయ కథవింటుంటే రంగయ్య కళ్ళు తొలకరి నుంచి ఓ మోస్తరు వానకురిపించాయి. Life is the series of accidents మనిషి చివరిదశలో కోరుకునేది ఒక్కటే, తను చావబోయేముందు కళ్లముందు నిల్చున్న ఆప్తుల కన్నీటి చుక్క.. సానుభూతి ఒలికించే ఒక్కమాట ... ముసలితనంలో ఒంటరితనం మంచిదే. ఆమె మాట్లాడుతుండగానే ఆయాసపు తెరవచ్చింది. రెండో మూడో ఎక్కిళ్ళు. ఓ గ్లాసుతో ఆమె నోట్లోకి నీరు వంచాడు రంగయ్య. ఒక్కగుటక మాత్రమే వేసింది. రెండోసారి ఆమె నోట్లో పోసిన నీళ్లతోబాటే ఆమె ప్రాణాలు బయట పడ్డాయి. రంగయ్య చాలా కంగారు పడ్డాడు.

ఈ రాత్రిపూట ఈ శవాన్ని ఇలా వదిలి వెళిపోవటమా! ఆమె పిల్లలు వచ్చేదాకా కాపలా కాయటమా! నిజమే తాను వెళ్లిపోతే. ఈశవాన్ని నిర్దాక్షిణ్యంగా కాకులు పొడుచుకొని తింటాయి.

ముసలమ్మ తలక్రింద దిండు క్రిందున్న కాయితాలు జాగర్తగా నడుంకు బిగించిన లుంగీలో దాచాడు.

అతని చెవులో ఆమె అన్న మాటలు. ఇంకా విన్పిస్తున్నాయి.

తండ్రికి తద్దినం పెట్టమని అడిగాను. ఇద్దరు కొడుకుకలకీ కోపం వచ్చింది. ఏం చేశాడమ్మా! నీ మొగుడు! కనీసం మమ్మల్ని ఇంటో అన్నా తిననిచ్చేడా! మేం యింట్లో వుంటే సహించాడా! ఎందుకూ ఆయనికి తద్దినం!" అని ఓసారి.

అమ్మా నువ్వు నాన్న పోయినప్పటి నుంచీ మమ్మల్ని ఇంతవాళ్ళని చేశావ్ నీకు ఏం కావాలన్నా ఇస్తాం. కానీ.. నాన్న మాట అంటే సహించం!" అన్న కొడుకులు తనని ఏం చేశారు. చివరిదశలో. ప్రాణం పొయ్యే స్థితిలో ఒక్కదాన్ని ఆ వంచలో చివరి గదిలో స్టోర్ రూంని ఖాళీ చేయించి - పడేశారు. మందు మాకు మంచినీళ్ళే

కరువయ్యేలా చేశారు.

దొంగతనానికి వచ్చిన రంగయ్యకు శవజాగరణం తప్పలేదు. క్రింద నిల్చున్న రాములు తెల్లవారగట్లదాకా చూసి ... రంగయ్య పట్టుబడ్డాడో ఏమయ్యాడో అనుకుంటూ వెనకి తిరిగి వెళ్ళిపోయాడు.

కరెంటు పోయింది. రంగయ్య శవం దగ్గరే కూర్చున్నాడు. అతని చేతుల్లో ఆ ముసలమ్మ చివరిగడియల్లో చెప్పిన మాటలు ప్రతిధ్వనిస్తుంటే.. ఎప్పుడు పట్టిందో కునుకు పట్టేసింది. శవం రంగయ్య. ఉన్నగది తల్పులు దగ్గరగా మూసి ఉన్నాయి. తర్వాత ఎవరో బయటగొళ్ళెం వేసినచప్పుడు రంగయ్యమేలు కొలిపేలా చేశాయి.

'అమ్మను చూశావురా అన్నయ్య! "ఏదిరా - ఆ పికినిక్కులో - ఏవేవో - వినోదాలు .. తెల్లారర్చా నిద్ర లేదుగా వచ్చి పడుకున్నాను నువ్వు చూసి వచ్చావా?"

లేదురా - అమ్మ నిద్రోతోంది. తెల్లార్చు ఆయాసవడిందో ఏమో. "నానమ్మా - అంటూ ఓ పిల్లాడి అరుపు. "పోకురా! ఇప్పటికేఆలస్యం అయ్యింది. టైం తొమ్మిదయింది. స్కూలు బస్సు వచ్చేస్తుంది. వెళ్ళు. వెళ్ళు"

టకా టకా బూట్లు చప్పుడు. అందరూ పిల్లలు వెళ్లిపోయినట్లు అన్పించింది రంగయ్యకు. ఎప్పుడో తెల్లారిందన్న మాట. ఎవరన్నా తలుపులు తోసి వస్తే తనని లోపల చూస్తే అనుకున్నాడు రంగయ్య.

అయింది. అనుకున్నంత అయింది. ఎవరో గొళ్లెంతీశారు. రంగయ్యను చూశారు. "బాబాయ్ .. దొంగ" అంతే ఇంటిల్లి పాదీ అక్కడికి వచ్చేశారు. కోడళ్లు ఇద్దరూ తమ తమ గదుల్లో ఏం పోయాయో చూసుకునేందుకు వెళ్ళిపోయారు. పెద్దకొడుకు కాబోలు పెద్ద ధైర్యంగా వచ్చి రంగయ్య చేయిపట్టుకొని గుంజాడు. 'దొంగ రాస్కెల్ రా ఇవతలికి" ఉరేయ్ తమ్ముడూ పోలీసు స్టేషన్‌కి ఫోన్ చెయ్యి" అన్నాడు. గాభరాగా.

రంగయ్య ఉలిక్కి పడ్డాడు. పోలీసు స్టేషన్‌కి ఏమని ఫోన్ చేస్తారు బాబూ! మీ యమ్మగారు చావు బ్రతుకుల్లో వుంటే వదలేసి మీరంతా పికినిక్కులకీ వినోదాలకి తిరిగామని చేస్తారా! చనిపోయిన తల్లిదగ్గర - కాపలాగా ఓ దొంగ కూర్చుని శివజాగరణం చేశాడని చేస్తారా! చెయిబాబూ! ఫోను చెయ్యి నేను మీ ఇంట్లో పోయిందల్లా వప్పచెబుతాను.

రాస్కెల్ ఏం తీసుకున్నావ్ రా! మా అమ్మని చంపేసి"

నేను గాదు బాబూ: ఆవిడని చంపింది మీరే! ఎంత మనసుకి కష్టం తగిల్తే అమ్మ తాళాలు ఇచ్చేసి పట్టుకొని పోబాబూ! ఈ ఇంట్లో వన్నీ -అన్నీ నేను సంపాయించినవే - అని అమ్మ మీ గురించి అంతా చెప్పేసింది."

ఇద్దరి కొడుకులకీ మాటరాలేదు. పెద్ద కోడలు గంగ ముందుకువచ్చి 'ఏం చెప్పిందేయ్' మేమేమన్నా ఆవిడని సతాయించామా!'

'ఎవరెవర్ని సతాయించారో నాకు తెలీదు. ఆ అమ్మ మాత్రం శవాన్ని కొడుకులకు ఇవ్వద్దు అని చెప్పింది. తన శవాన్ని దహనం చేయమని నాకే చెప్పింది. ఎంత వళ్ళు మండిందో - చావబోయేముందు వీలునామా కాయితాలు నాకే ఇచ్చేసింది. ఇందులో ఏముందో చదివించి అప్పుడిస్తాను. ముసలితనం అందరికీ వస్తుంది. అది మరచిపోకండి'

అనేసి రంగయ్య తల్పుతీసికొని వీధిలోకి వచ్చాడు. రిక్షా కోసం. తన కొడుకు రిక్షాయే అటురావటం తోటే.

"రా. రా మురళీ..'

ఇక్కడున్నావా. నాన్నా రాత్రంతా నీ కోసం వెదికాం. కోడళ్ళు మనవళ్ళు అంతా తలో దారిన వెళ్ళారు. వెదుక్కుంటూ నాన్నా ఎంతసేపటికి నువ్వు రాలేదు.పోలీసుస్టేషన్లో చెప్పివస్తున్నాను.." అన్నాడు మురళి.

"రా.రా ఇక్కడే ముసలమ్మ శవం ఉంది. మనింటికాడికి తీసికొని వెళ్దాం."

అమ్మ కొడుకులు ఇద్దరూ చూస్తుండగానే ఆ శవాన్ని రిక్షాలోకి ఎక్కించారు. అమ్మ కొడుకు లిద్దరికీ ఏం చేయాలో తేచక రిక్షాతో బాటే నడిచారు. పిల్లలు భార్యలు వెంట వస్తుంటే. అప్పుడు బాబూ పిల్లలికి తల్లి దండ్రులనే పట్టుకొని బ్రతకటం చిన్నప్పుడెలాగో పెద్దప్పుడూ అలానే ఉండాలి. అన్నాడు రంగయ్య. ●

## నిర్వచనాలు

"దున్నపోతుపై వాన" అంటే?

"మీ ప్రోగ్రాం లేమీ బావుండటం లేదు" అని టి.వి.కి వ్రాసి చూడు నీకే తెలుస్తుంది.

** ** **

'సాఫ్ట్ విలన్' అంటే?

"పగవాడి ఇంటిముందు మర్రిచెట్టు నాటి నీళ్ళు పోసేవాడు"

** ** **

తాతకు దగ్గులు నేర్పటమంటే?

"గూర్ఖాల కాలనీకి 'నైట్ వాచ్‌మన్'గా వెళ్తా"నటం!

** ** **

-కంకిపాటి ప్రభాకరరావు

## ప్లాస్టిక్ ఇల్లు కట్టి చూడు

ప్లాస్టిక్ పూలు, బొమ్మలు చూశాం. ప్లాస్టిక్ బాంబులు గురించి విన్నాం. మరి ఇప్పుడు ప్లాస్టిక్ ఇళ్ళు! అవును. ఇంకా నమ్మకం కుదరకపోతే ఫిన్‌లాండ్‌లోని పోర్వా [Porvoo] అనే వూళ్ళో ప్లాస్టిక్ భవనం ఉంది. వెళ్ళి చూడండి?

నెస్టెహాస్ [Nestehaus] అని పిలువబడే ఈ ప్లాస్టిక్ భవనం దాదాపు నాలుగు వందల చదరపు మీటర్ల వైశాల్యం గల రెండంతస్థుల భవనం. దీని నిర్మాణం 1989లో మొదలై ఈ మధ్యనే ముగిసింది. మన్నికలో గానీ, అందంలోగానీ ప్లాస్టిక్ ఇళ్ళు ఏ మాత్రం తీసిపోవు. ఈ భవనంలో సౌరశక్తి, చమురు యంత్రాలకు సంబంధించిన పరిశోధన సాగుతోంది.

సాధారణంగా గృహనిర్మాణంలో ఐదు శాతం వాడబడే ప్లాస్టిక్ ఈ భవనంలో దాదాపు 75 శాతం వాడబడింది. నిజానికి ప్లాస్టిక్‌తో ఉక్కు, సిమెంటు వంటివి సరైన నిష్పత్తిలో కలిపితే ఆ భవనాల వాతావరణానికీ, తుప్పుకీ కాకుండా, అగ్ని బారి నుండి కూడా కాపాడవచ్చు. అంతే కాకుండా సాధారణంగా వాడబడే పదార్థాలు ఎంతో శక్తిని [ఉష్ణ శక్తిని] గ్రహించుతాయి. అయితే ఈ భవనాలలో అవసరంలేని ఉష్ణశక్తిని పరావ గావించిన శక్తిని మరోరకంగా ఉపయోగం చేయవచ్చు. అలా పరావర్తనం .గించుకోవచ్చు.

అమెరికాలోని మెల్‌బర్న్‌లో గల నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హోమ్ బిల్డర్స్ రీసర్చి సెంటర్ ఇంకా మెరుగైన రీతిలో గృహనిర్మాణానికి పరిశోధన కావిస్తోంది.

- నాగసూరి వేణుగోపాల్

